# రండి తిరిగి యెరూషలేమును కడుదాం!

- ఈ మనిషి గురించి తెలియని వారికోసం
- ఈ మనిషి యెరూషలేము పట్టణమును  తిరిగి కట్టాడు
- 142 సం  ,కంటే ముందుగా బబులోనుచే నాశనము చేయబడిన యెరూషలేము యొక్క గోడలు కూలినవి, గుమ్మములు కాల్చివేయబడినవి, పట్టణమంతయు చెత్తతో నిండిన పరిస్థితి.

✓ అపరిచితులతో, దొంగలతో, శత్రువులతో యెరూషలేము నింపబడినది. ఒకవైపు నేలపై కూలిన శిధిలాలు మరోవైపు శత్రువులతో యెరూషలేము నిండినది.

✓ యూదా 70 సం, బబులోనులో శిక్షననుభవించిన తరువాత దేవుడు వారిని తిరిగి పునరుద్ధరించుట ప్రారంభించాడు.

✓ యూదా వారు వారి విగ్రహారాధనను బట్టి, తిరుగుబాటు బట్టి వారు 70 సం, బబులోను నిర్బంధములోనికి కొనిపోబడిరి.

92 సం,ల వ్యవధిలో మూడు గుంపులుగా వీరు తిరిగి వచ్చిరి.

1. మొదటి గుంపు జెరుబ్బాబెలుతో క్రీ.పూ 536 లో తిరిగి రాగా.
2. రెండవ గుంపు ఎజ్రాతో క్రీ.పూ 457 లో అనగా 79 సం, తర్వాత వచ్చిరి.
3. మూడవ గుంపు నేహెమ్యతో క్రీ.పూ 444 లో - అనగా 13 సం,ల తర్వాత వచ్చిరి, ఈ గుంపు యెరూషలేము పునరుద్ధరణ కొరకు వచ్చిన వారు.

యెషయా ప్రవక్త ద్వారా 120 సం, ముందుగానే ఈ పట్టణమును కట్టువిషయమును తెలియజేసిన దేవుడు.

పారసీకుడగు కోరెషు ద్వారా జరుగబోవు పునరుద్ధరణను గూర్చి తెలియజేసెను.

యెషయా 44:28

కోరెషుతో  నా మందకాపరి, నా చిత్తమంతయు నెరవేర్చువాడా, అని చెప్పువాడను నేనే. యెరూషలేముతో నీవు కట్టబడుదువనియు దేవాలయమునకు పునాది వేయబడుననియు నేను చెప్పుచున్నాను.

- ✓ కోరెషును తన మంద కాపరిగా పిలుస్తున్న
- ✓ దేవునిచే వాడబడిన వారిలో ఫరో, నెబుకద్నెజరు మరియు ఇతర ఇశ్రాయేలీయుల శత్రుదేశాలు వున్నవి.

నేహెమ్య జీవితము చూచినట్లయితే.

- ✓ నేహెమ్య గిన్నె అందించువాడు
- ✓ నేహెమ్య రాజునకు అతి సమీపముగా ఉండువాడు.
- ✓ రాజు కందించు ద్రాక్షరసమును తాను త్రాగి పరీక్షించిన తర్వాతే రాజునకిచ్చేవారు.
- ✓ రాజు వద్ద నమ్మకమును సంపాదించుకొనిన వాడు.

నేహెమ్య 1 : 1 - 4

1  హకల్యా కుమారుడైన నెహెమ్యాయొక్క చర్యలు. ఇరువదియవ సంవత్సరములో కిస్లేవు మాసమున నేను  షూషను కోటలో ఉండగా

2  నా సహోదరులలో హనానీయను ఒకడును యూదులలో కొందరును వచ్చిరి. చెరపట్టబడిన శేషములో తప్పించుకొనిన యూదులను  గూర్చియు,  యెరూషలేమును గూర్చియు నేను వారి నడుగగా

3 వారుచెరపట్టబడినవారిలో శేషించినవారు ఆ దేశములో బహుగా శ్రమను నిందను
పొందుచున్నారు; మరియు యెరూ షలేముయొక్క ప్రాకారము పడద్రోయబడినది; దాని
గుమ్మములును అగ్నిచేత కాల్చ బడినవని నాతో చెప్పిరి.

4 ఈ మాటలు వినినప్పుడు నేను కూర్చుండి యేడ్చి, కొన్ని దినములు దుఃఖముతో
ఉపవాసముండి, ఆకాశమందలి దేవుని యెదుట విజ్ఞాపన చేసితిని.

1 . మొదటగా దేవుని యొద్ద నుండి భారము కలిగి ఉండాలి.
2 . రెండవదిగా దేవుని యొద్ద నుండి దర్శనము కలిగి ఉండాలి.
3 . మూడవదిగా దేవుని ఒక పనిని అప్పగించి ఉండాలి.

నేహెమ్య యెరూషలేము నుండి తిరిగి వొచ్చిన తన సహోదరుడు హనానీయ యెరూషలేము పరిస్థితిని గూర్చి అడుగగా ఆ సహోదరుడు పరిస్థితిని తెలియజేసాడు.

యెరూషలేము సంఘమునకు సాదృశ్యము

హనానీయ యెరూషలేము దయనీయ పరిస్థితిని వివరించెను.

1 . గోడలు కూలివున్నాయి
2 . గుమ్మములు కాలిపోయున్నాయి
3 . దేవుని ప్రజలు వెక్కిరింపబడుతున్నారు
4 . శత్రువులు, దొంగలు యెరూషలేములో తిరుగుతున్నారు.

ఆత్మీయంగా గోడలు రక్షణకు, వేరుచేయబడుటకు సాదృశ్యము.

గుమ్మములు స్తుతులకు సాదృశ్యముగా వున్నవి

యెషయా 60 : 18

ఇకను నీ దేశమున బలాత్కారమను మాట వినబడదు నీ సరిహద్దులలో పాడు అను మాటగాని నాశనము అను మాటగాని వినబడదు రక్షణయే నీకు ప్రాకారములనియు ప్రఖ్యాతియే నీ  గుమ్మములనియు నీవు చెప్పుకొందువు.

- ✓ ఇప్పటి పరిస్థితిలో అబద్ధ బోధలు, అసత్య కృపా వాక్యము రక్షణను కూల్చివేసే పరిస్థితులు.

నేహెమ్య ఈ విషయములు వినగా తన హృదయమందు దేవుని భారముచే నింపబడి, ఆయన ఏడ్చెను, ఆయన ఉపవాసము చేసెను, ఆయన ప్రార్థన చేసెను.

## నిజమైన దర్శనము గొప్ప భారంతో ప్రారంభమగును.

ఇటువంటి భారము దేవుడు పనిని పట్టుదలతో ముగించువారికి ఇస్తాడు అనగా ఈ విషయములో యెరూషలేమును తిరిగి స్తుతులతో నింపువరకు నిద్రపోని సేవకుడు అని అర్థము.

ఈనాటి ఆత్మీయ యెరూషలేము అనగా సంఘము అధోగతిలో వున్నది.

- ✓ అసత్య కృప
- ✓ స్వకీయ మహిమ
- ✓ శరీర పోరాటాలతో సంఘము నిండి వున్నది.
- ✓ ఒక సారి రక్షించ బడి పాపములో జీవించిన కృప మనలను పట్టించుకోదు అనే విధానం.
- ✓ లోకాను సారమైన ఆరాధన

**నిజమైన స్తుతి ఒక వింత అగ్నిచే కాల్చివేయబడినది.**

అమెరికాలో సంఘములో టాటూ పార్లర్, సూపర్ బౌల్ ఫ్యాన్ లతో నింపబడింది.

మత్తయి *5:4* లో యేసయ్య చెప్పిన రీతిగా

దుఃఖపడువారు ధన్యులు; వారు ఓదార్చబడుదురు.

✓ దేవుని రాజ్యమును గూర్చి దుఃఖబడు నేహెమ్యను మనము చూడవచ్చును

ఒకవేళ దేవుడే ఆ భారము ఒక సేవకునికి పెడితే దాని అంతము ఓదార్పుచే నింపబడుతుంది అని చూడగలము.

✓ నేహెమ్య తన దర్శనమును రాజుకు తెలియజేసెను

నేహెమ్య *2:1* అటుతరువాత అర్తహషస్త రాజు ఏలుబడికాలమున ఇరువదియవ సంవత్సరములో నీసాను మాసమందు రాజు ద్రాక్షారసము త్రాగవలెనని చూచుచుండగా నేను ద్రాక్షారసము తీసికొని రాజునకు అందించితిని. అంతకు పూర్వము నేనెన్నడును అతనియెదుట విచారముగా ఉండలేదు.

*2:2* కాగా రాజునీకు వ్యాధిలేదు గదా, నీ ముఖము విచారముగా ఉన్నదేమి? నీ హృదయదుఃఖము చేతనే అది కలిగినదని నాతో అనగా

## నేహెమ్య తన బాదంతయు తెలియజేసెను.

రాజుచే పంపబడుట. - నేహెమ్య *2 : 3 - 6*

*Neh 2:3* నేను మిగుల భయపడిరాజు చిరంజీవి యగునుగాక, నా పితరుల సమాధులుండు పట్టణము పాడైపోయి, దాని గుమ్మములును అగ్నిచేత కాల్చబడి యుండగా నాకు దుఃఖముఖము లేకపోవునా అని రాజుతో అంటిని.

*Neh 2:4* అప్పుడు రాజుఏమి కావలసి నీవు మనవి చేయుచున్నావని నన్నడుగగా, నేను ఆకాశమందలి దేవునికి ప్రార్థన చేసి

*Neh 2:5* రాజుతోనీ సముఖమందు నేను దయపొందినయెడల, నా పితరుల సమాధులుండు పట్టణమును తిరిగి కట్టునట్లుగా నన్ను యూదాదేశమునకు పంపుడని వేడుకొనుచున్నానని నేను మనవి చేసితిని.

*Neh 2:6* అందుకు రాజు రాణి తన యొద్ద కూర్చునియుండగానీ ప్రయాణము ఎన్నిదినములు పట్టును? నీవు ఎప్పుడు తిరిగి వచ్చెదవని అడిగెను. నేను ఇంత కాలమని చెప్పినప్పుడు రాజు నన్ను పంపుటకు చిత్తము గలవాడాయెను.

నెహెమ్య ఒక గొప్ప నిర్వాహకునిగా  సమయ పాలన కలిగినవాడు, రాజుకు సమయమును తెలియజేసి రాజుచే పంపబడిన వాడు.

సంఘములో కూడా అటువంటి నిర్వాహకులు వరమును కలిగివున్నారని వాక్యము తెలియ జేస్తుంది.
ప్రభుత్వములు చేయువారు - 1 కొరింది 12 : 28

*1Co 12:28* మరియు దేవుడు సంఘములో మొదట కొందరిని అపొస్తలులు గాను, పిమ్మట కొందరిని ప్రవక్తలుగాను, పిమ్మట కొందరిని బోధకులుగాను, అటుపిమ్మట కొందరిని అద్భుత ములు చేయువారిని గాను, తరువాత  కొందరిని స్వస్థపరచు కృపావరములు గలవారినిగాను, కొందరిని ఉపకారములు చేయువారినిగాను, కొందరిని ప్రభుత్వములు చేయువారిని గాను, కొందరిని నానా భాషలు మాటలాడువారినిగాను నియమించెను.

ఒక ఖచ్చితమైన పనికి మన రాజు యేసయ్యచే పంపబడుట పరలోక సైన్యమును వెనుక కలిగి ఉండుటయే.

*మత్తయి సువార్త 10 : 1*
ఆయన తన పండ్రెండుమంది శిష్యులను పిలిచి, అపవిత్రాత్మలను వెళ్లగొట్టుటకును, ప్రతివిధమైన రోగమును ప్రతివిధమైన వ్యాధిని స్వస్థపరచుటకును, వారికి అధికార మిచ్చెను.

## నెహెమ్యా యెరూషలేములో వ్యతిరేకతను చూచెను.

- ✓ ఒక పద్ధతికి అలవాటు పడ్డవారిని మార్చుట కదిలించుటకు దేవుని జ్ఞానం కావలి .
- ✓ నెహెమ్యా రాత్రి జామున గోడలను గుమ్మములను పరిక్షించు వరకు ఎవరితో దర్శనమును పంచుకోలేదు.

కొద్దిమంది పనివారితో అంత పెద్ద పని చేయుట కష్టము, ఒకవైపు శత్రువు మరోవైపు దేవుని భారముల మధ్య తన దర్శనమును తెలియజేసెను.

*నెహెమ్యా 2:17*
అయితే వారితో నేనిట్లంటినిమనకు కలిగిన శ్రమ మీకు తెలిసియున్నది, యెరూషలేము ఎట్లు పాడైపోయెనో దాని గుమ్మములు అగ్నిచేత ఎట్లు కాల్చబడెనో మీరు చూచియున్నారు, మనకు ఇకమీదట నింద రాకుండ యెరూషలేముయొక్క ప్రాకారమును మరల కట్టుదము రండి.

*18* ఇదియుగాక నాకు సహాయము చేయు దేవుని కరుణాహస్తమును గూర్చియు, రాజు నాకు సెలవిచ్చిన మాటలన్నియు నేను వారితో చెప్పితిని. అందుకు వారుమనము కట్టుటకు పూనుకొందము రండని చెప్పి యీ మంచికార్యము చేయుటకై బలము తెచ్చుకొనిరి.

## ఒక నిజమైన దర్శనము తెలియ జేయగ ప్రజలు సరే అనిరి.

*142 సం, ల శిధిలాలను 52  రోజులలో తిరిగి కట్టిరి.*

***Neh 6:15*** ఈ ప్రకారముగా ఏలూలు మాసము ఇరువది యయిదవ దినమందు, అనగా ఏబదిరెండు దినములకు ప్రాకార మును కట్టుట సమాప్తమాయెను

ఈ సంఘము పట్ల మనకు ఒక భారము వున్నది ఈ భారము ఒక దర్శనమునకు నడిపినది మనము పనిపూర్తి చేయుటకు మన రారాజు యొక్క అప్పగింత కావలి.